
ఈవారం కథ

# రాక్షసుడి కన్ను

– గోపరాజు నాగేశ్వరరావు

రైల్వే స్టేషన్లో అంతగా సందడి లేదు. రాత్రి ఎనిమిది గంటలదాకా ఆ స్టేషన్ గుండా వెళ్ళే రైలే లేదు. స్టేషన్లో అక్కడక్కడా సిమెంటు బెంచీల మీద సాధువులూ, బిచ్చగాళ్ళూ విశ్రాంతిగా పడుకున్నారు. అంతా నిశ్శబ్దంగా వుంది.



సాయంత్రం ఆరు గంటలు కావస్తోంది. క్యాంటిన్ అయ్యరు ఇంట్లో స్నానంచేసి, ముస్తాబై నెమ్మదిగా నడుచుకుంటూ రైల్వేస్టేషనుకు దారి తీశాడు.

మరో రెండు గంటల్లో రైలొస్తుంది. కాఫీ, టీ, ఇడ్లీ, వడ లాంటివి దగ్గరుండి సిద్ధం చేయించాలి.

ప్లాటుఫాంమీద హుందాగా నడుస్తూ స్టేషన్ మాస్టరు గదిలోకి తొంగిచూశాడు అయ్యరు.

స్టేషన్మాస్టరుకు ఉబుసుపోవట్టుంది. కాలు కాలిన పిల్లిలా గదిలోనే అటూ, ఇటూ పచార్లు చేస్తున్నాడు.

గది వాకిట్లో ఒక్క క్షణం ఆగి, "ఏం సార్ బెంజిమన్‌గారూ! రండి. ఓ గుక్క కాఫీ తాగొద్దురు" పిల్చాడు అయ్యరు.

బెంజిమన్ గిరుక వెనక్కుతిరిగి, అయ్యర్ని చూసి నెనులుబాటుగా నవ్వి గదిలోంచి బయటికొచ్చాడు. ఇద్దరూ కలిసి క్యాంటిన్లోకి దారితీశారు.

పనివాళ్ళందర్నీ ఒక్కక్షణం అలవాటుగా అదిలించి, కిటికీవారగా కుర్చీలో కూచుంటూ బెంజిమన్ను కూడా "కూచోండి" అని, కుర్చీ చూపించాడు అయ్యరు. క్యాంటిన్ కుర్రవాడె వరో రెండు కప్పుల్లో కాఫీ తెచ్చి వాళ్ళముందుంచాడు. అది వాళ్ళకు రోజూ అలవాటే.

"సార్ ... ఎస్.ఐ. గారొస్తున్నారు" చెప్పాడు, ఇందాక కాఫీ తెచ్చిన కుర్రవాడు.

"ఇంకో కాఫీ పట్రా" అని, తలుపువేపు చూసి – ఎస్.ఐ. ఎదురుగా కనిపించగానే "రండి సార్ ... రండి" అంటూ ఆహ్వానించాడు అయ్యరు.

ఎస్.ఐ.తోపాటే మరో కాఫీ కూడా వచ్చింది.

అయ్యరెందుకో గాని కిటికీలోంచి దూరంగా చూపులు నాటి దీక్షగా చూస్తూ కూర్చున్నాడు, మౌనంగా.

బెంజిమన్ ఒక్కక్షణం ఆలోచించి – అర్థం కాక – కుర్చీలోంచి ఓ అంగుళం పైకి లేచి – అయ్యర్ చూస్తున్నవేపే తనూ చూశాడు. విషయం అర్థమైంది. బెంజిమన్ పెదాలు చిర్నవ్వుతో విచ్చుకున్నాయి.

దూరంగా సిమెంట్ బెంచీమీద నిర్లక్ష్యంగా పడుకుని వుంది రత్తాలు!

'మట్టిలో మాణిక్యం' అంటే అదేనేమో! ఆలనా, పాలనా లేకుండా, అనాథగా ఆ స్టేషన్లోనే పుట్టి, అక్కడే పెరిగింది రత్తాలు. మరి ఏ అందగాడు అవసరానికి కక్కుర్తిపడ్డాడోకానీ, స్టేషన్లో వుంటూ రైళ్ళలో అడుక్కునే ఓ బిచ్చగత్తె కడుపున పుట్టింది రత్తాలు. ఎర్రగా, గుమ్మటంలా బొద్దుగా – చిన్నప్పుడే అది ప్లాటుఫారాలమీద గువగువా నడుస్తుంటే చూడముచ్చటగా వుండేది. క్రమంగా రోజులు దొర్లి – కాలం పదహారు క్యాలెండర్లను నమిలి మింగింతర్వాత రత్తాలు అందం రోజు రోజుకీ శుక్లపక్షపు చంద్రుడికి మల్లే మెరిసిపోతోంది.

రత్తాలు అందాన్ని చూసి మనసులో కోర్కెలు కలనేసినా, స్టేషన్ హెడ్డుగా వున్న హోదావల్ల

22-7-94 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

తన కోర్కెను గుండెలోనే గొంతు నులిమి చంపేసుకున్నాడు బెంజిమన్. ఆ విషయం అతగాడికొక్కడికే తెలుసు.

ఇక ఎస్.ఐ. విషయానికొస్తే, స్నేహితులు ఆనందపడితే వాళ్ళ ఆనందం చూసి తనూ ఆనందపట్టం తప్ప, ఆయనకు ఏ విషయం లోనూ చొరవలేదు. పైగా భార్య గుర్తొస్తేనే ఎస్.పి.ని చూసినంతగా భయం!

అయ్యర్ రత్తాలు మీంచి చూపుల్నింకా మరల్చనే లేదు.


బెంజిమన్ అంగుళం కిందికి జారి కుర్చీలో తాపీగా కూచున్నాడు.

"ఏంటి కథ?" రహస్యంగా అడిగేడు ఎస్.ఐ. బెంజిమన్ చెవిలో.

"మామూలు కథే. గురుడు మళ్ళీ రత్తాలు. ..." 'రత్తాలు' అన్న మాట అయ్యర్‌కి వినిపించిందేమో – తక్కున తల తిప్పి మిత్రులవేపు చూస్తూ అదోలా నవ్వి తాపీగా కూచున్నాడు.

"ఏంటి సార్ ... అయ్యర్‌గారూ! ఇలాంటి గుంటముండలకోసం కూడా అంతగా ఆలోచించాలా? 'క్యారెక్టర్' విషయంలో అలాంటి వాళ్ళకు పట్టింపులుండవు. కాకుంటే ఉట్టిగనే కదిలిస్తే ఉలుకూ, పలుకూ వుండదు. గట్టిగా ఓ పది రూపాయలు పారేస్తే గమ్మున వచ్చేస్తారు" అయ్యర్తో చెప్పాడు ఎస్.ఐ.

అయ్యరేం మాట్లాళ్ళేదు. బెంజిమన్ కల్పించుకుంటూ – "ఆ ప్రయత్నాలన్నీ అయిపోయి చాలా రోజులైంది. పాపం . .. నిజంగా అయ్యరుగారా గుంటదానికి ఎంత డబ్బు ఇచ్చారో! అది కాక – పూలనీ, పళ్ళనీ – మధ్య మధ్యలో క్యాంటిన్ కాఫీలూ, టిఫెన్లూ ... ఇచ్చింది మాత్రం నవ్వుతో పుచ్చేసుకోటం తప్ప ఒంటిమీద చెయ్యేస్తేనే ఆ ముండ ముఖ్ఖసం దిలా రెచ్చిపోతుంది. ఆడవి దున్నలా రంకె లేస్తుంది. పరువు సార్ ... పరువుకోసం చేతులు ముడుచుక్కూచుంటున్నారు అయ్యర్‌గారు. పాపం ... ఆయన మాత్రం ఏం చేస్తారు?" సానుభూతి వ్యక్తం చేస్తూ నోటితో అదోలా చిన్న శబ్దం చేశాడు బెంజిమన్.




కనుగుడ్లను కొలుకుల్లోకి తోస్తూ మధ్య మధ్యలో రత్తాల్ని రహస్యంగా గమనిస్తూనే వున్నాడు అయ్యరు.

ఎస్.ఐ.కి రత్తాలు 'సైకాలజీ' విచిత్రంగా తోచింది. దీర్ఘంగా ఆలోచించి – "ఇలాంటి వాళ్ళకు 'క్యారెక్టర్' విషయంలో పట్టింపులుండ వన్నది మా మూడు సింహాలంత సత్యం. మన మూడు కోతులంత వాస్తవం" అని అను మానంగా ముఖం పెట్టి బెంజిమన్ను చూస్తూ "దానికి 'ఫ్రిజిడిటీ' వుందేమో?" అన్నాడు.

బెంజిమన్ ఏం మాట్లాళ్ళేదు. మౌనంగా శూన్యంలోకి చూస్తూ కూర్చున్నాడు.

స్టేషన్లో దీపాలు వెలిగాయి. ఎనిమిది గంటల రైలుకోసం ప్రయాణీకులు ఒక్కొక్కళ్ళే స్టేషను కొస్తున్నారు. బయట్నించి రిక్షా గంటల చప్పుళ్ళు వినిపిస్తున్నాయి.

"ఆఫీసుకు వెళ్తాను ..." బెంజిమన్ పైకి లేచి నించున్నాడు.

"ఇడ్లీ, వడ, కాఫీ, టీ – రెడీ సార్" బయట్నించే పెద్దగా అరిచాడు కుర్రవాడు. అయ్యర్ తృప్తిగా తల పంకించాడు.

ఎస్.ఐ. కూడా కుర్చీలోంచి పైకి లేస్తూ – "అయ్యర్‌గారూ! ఏదిఏమైనా ఇలాంటి పెండింగ్ ఫైళ్ళు మహా తలనొప్పి. అటో ఇటో తేల్చెయ్యాల్సిందే. దాంతో మీకు మాట కలిపే చనువుంది కనక దాన్ని పిల్చి శుభ్రంగా సబ్బుతో స్నానంచేసి, రైలెల్లింతర్వాత ఓ గంటాగి రమ్మని చెప్పండి. క్యాంటిన్ కుర్రాళ్ళంతా అప్పటికి వెళ్ళిపోతారు కదా? దాన్ని లోపలికి లాగి వ్యవహారం ముగించండి. తేలిపోతుంది – ఫ్రిజిడిటీ ... గ్రిజిడిటీ ..." టోపీని తలమీద పెట్టుకుని సర్ది చెప్పాడు ఎస్.ఐ.

అయ్యర్ ప్రశ్నార్థకంగా బెంజిమన్ వేపు చూశాడు.

బెంజిమన్ ఎస్.ఐ. కళ్ళలోకి చూసి – "అలా 'ఫైలు ఫైనలైజ్' చేస్తే బాగానే వుంటుంది. కానీ వాడున్నాడే ... ఆ కుష్టు బాబాదే పెద్ద సమస్య!" అన్నాడు నసుగుతూ.

* * *

స్టేషన్‌కు ఓ మూలగా వేపచెట్టు కింద, ఎర్రంచు నల్ల దుప్పట్లో పరుచుకొని పడుకున్నాడు కుష్టుతాత. స్టేషన్లో బిచ్చగాళ్ళకి, సాధువులక్కూడా కుష్టుబాబా అంటే చాలా గౌరవం. అందరికీ తల్లో నాలుకలా వుంటాడు.

వ్యాధి రాకముందు చాలా కాలం కుష్టు బాబా రాజకీయాల్లో తిరిగేట్ట. అదేదో వూరికి సర్పంచ్‌గా కూడా చేసేట్ట. తీరా వ్యాధి సోకిం తర్వాత వున్న ఊరూ, అయినవాళ్ళు కూడా అసహ్యించుకుంటే పూలమ్మిన చోట కట్టెలమ్మ లేక చక్కా వూరొదిలొచ్చి స్టేషన్లో సెటిలయ్యేట్ట!

రాజకీయానుభావం వల్ల అబ్బిన దర్పం అతడి నింకా విడిచిపెట్టలేదు. జబ్బు వేళ్ళను కొరుక్కుతిన్నా, అతడి గొంతింకా శాసిస్తున్నట్టే గంభీరంగా వినిపిస్తుంది.

కుష్టుబాబాకు రత్తాలంటే చాలా అభిమానం.

దుప్పటి నుంచి పక్కకు సొర్లి సిమెంటు బెంచీ వేపు చూస్తో – "రత్తాలూ...!" అని పిల్చాడు.

రత్తాలు బెంచీ మీంచి ఛెంగున పైకి లేచి, బాబా దగ్గరికి వెళ్ళి నించుంది.

"అన్నం తిన్నావా తల్లీ?" అడిగేడు బాబా – అభిమానంగా చూస్తో.

రత్తాలు సమాధానం చెప్పకుండా, బాబా పక్కనే కొంచెం దూరంగా నేల మీద చతికిల బడి కూచుంది మౌనంగా.

బాబాకు పరిస్థితి అర్థమైంది. "డబ్బుల్లేవా?" అడిగేడు జాలిగా.

"నిన్నమొన్నిచ్చిన డబ్బులూ, అయ్యర్నడికి తెచ్చిన డబ్బులూ కలిపి సైరుకొని తెచ్చాను. బుట్టఅల్లి అమ్మితేనే మళ్ళీ నా దగ్గర డబ్బు..."

బాబా రత్తాలు వేపు సాదరంగా చూసేడు. 'కల్చర్డ్' సమాజాన్నీ, 'లంపెన్' ప్రపంచాన్నీ రెండింటినీ తెరచి చూసిన అనుభవం బాబా కుంది. 'రత్తాల్లాంటి పిల్ల తారసపట్టం విచిత్రమే!' అనుకున్నాడు బాబా.

"పిచ్చిపిల్ల!" – జీవితానుభావ సారం అతడి పెదాల వెనుక శబ్దంలా గుడగుడలాడింది.

"రత్తీ... రత్తీ..." క్యాంటిన్ ముందు నిలబడి పెద్దగా పిల్చేడు అయ్యారు. రత్తాలు తలెత్తి అయ్యర్ని చూసింది. లేచి నించొని అయ్యరు వేపుకు వేగంగా నడిచి వెళ్ళి, "ఏంటి

## స్టాండింగ్ పొజిషన్

ఒకసారి మార్క్‌ట్వెయిన్ క్షౌరశాలకు వెళ్ళాడు.


"మీరు ఈవూరికి కొత్తవారిలా కన్పిస్తున్నారు..." అన్నాడు క్షురకుడు.

"ఔను... నేను ఇక్కడికి వచ్చింది ఇదే మొదటిసారి"

"మీరు మంచి సమయాన్కి వచ్చారు. ఈ రోజు సాయంత్రం సెంట్రల్ హాస్‌లో మార్క్‌ట్వెయిన్ ఉపన్యాసం వుంది. దాన్ని వినడాన్కి జనం క్రిక్కిరిసి చేరుతారు. మీరూ వెళ్తారా...?"

"వెళ్ళాలనుకుంటున్నాను..." అన్నాడు ట్వెయిన్.

ఆ క్షురకుడు మీరింకా టికెట్ కొనుక్కున్నట్లుగా తోచడం లేదు. ఈపాటికి టికెట్లన్నీ అయిపోయి వుంటాయి. మీరు బహుశా నిలబడాల్సి వస్తుంది" అన్నాడు. అది వింటూనే "మాట్లాడుతున్నప్పుడంతా నిలబడటమే నా అవస్థ..." అని చమత్కరించాడు మార్క్‌ట్వెయిన్.



సారూ?" అడిగింది.

అయ్యరు రత్తాలు ముఖంలోకి జాలిగా చూసేడు. రత్తాలు వించి సన్నగా గవులు కంపు గాలివెంటే వచ్చి ముక్కుపుటాలకు సోకుతోంది.

చేతిలో వున్న వంటసబ్బును రత్తాలు కిస్తూ- "రైలెళ్ళిపోగానే బాత్రూమ్‌లో స్నానం చేసిరా. అప్పటికి భేరం అయిపోతుంది. మిగిలిన ఇడ్లీలు, వడలు పట్టుకుపోదువు.." చెప్పేడు అయ్యరు.

రత్తాలు తలాడించి, సబ్బు తీసుకుని వెళ్ళి పోయింది. అయ్యరు క్యాంటిన్లోకి దారితీసేడు.

"ఏందట?" తిరిగొచ్చిన రత్తాల్ని అడిగేడు బాబా.

"రైలెళ్ళిపోంగానే మిగిలిన పరుకు తీసుకు పోమ్మనాడు" చెప్పింది రత్తాలు.

బాబా కళ్ళు చికిలించి, తన చేతుల వేపు చూసుకున్నాడు.మొండిగా కనిపించేయి! మెరు పుకళ్ళతో ముసిముసిగా నవ్వుకున్నాడు!

బాబా అలాంటి నవ్వు ఎప్పుడోకానీ నవ్వడు. ఒకరోజు అర్ధరాత్రి ఎవడో రౌడీ వెధవ రత్తాల్ని బలవంతం చెయ్యబోతే బాబావే అడ్డంపడ్డాడు. బాబా బలవంతుడేం కాదు. కాకుంటే మొండి చేతుల్తో వాణ్ణి వాటేసుకోబోతే భయపడి పారి పోయాడు.

లైటు వెల్తుర్లో బాబా నవ్వును అప్పుడు చూసింది రత్తాలు. మళ్ళీ ఇప్పుడు అదే నవ్వు!


బాబా కళ్ళన్నీ రత్తాలు చేతిలో వున్న సబ్బు మీదే వున్నాయి. "అయ్యరు క్యాంటిన్‌కి వెళ్ళ కుండా ఆకలి తీరే మార్గం లేదు కదూ?" అడిగేడు చిన్నగా.

బాబా కూడా ఇంకా ఏమీ తిన్లేదని అప్పటికీ గ్రహించింది రత్తాలు. సమాధానం చెప్పకుండా మౌనంగా కూచుంది.

బాబా చిన్నగా పిట్టార్చి పక్కకు తిరిగి ఒత్తి గిలి పడుకున్నాడు.

స్టేషన్లో - రైలొస్తున్న హడావుడి మొదలైంది.

* * *




చల్లగాలికి బాబా కంటిమీద కునుకెప్పుడు పట్టిందో, క్రమంగా గాఢ నిద్రలోకి జారుకు న్నాడు.

స్టేషన్లో ఏదోగొడవ, గొడవగా వుంది. ఎస్.ఐ. ఎవర్నో బండబూతులు తిడుతున్నాడు. ఎవరో ఉరుకుతూ దగ్గరికి వస్తున్నట్టు గ్రహిం చేడు బాబా. చెవాల్న లేచి వించొని, పరీక్షగా చూసేడు.

"బాబా!" గావుకేక పెట్టింది రత్తాలు. అప్పటికే ఎస్.ఐ., బెంజిమెన్ రత్తాల్ని చుట్టు ముట్టేరు. అయ్యరు రత్తాలు చెయ్యిపట్టుకుని బలంగా లాగుతున్నాడు.

రత్తాలు పెద్దగా అరుస్తూ, పెనుగులాడు తోంది.

బాబా ఆలస్యం చెయ్యలేదు. పూనకం వచ్చి నట్టు వూగిపోతూ "ఆగండిరా ... దొంగనాయా ళ్ళరారా..." అంటూ, రెండే రెండంగల్లో వెళ్ళి ముందుగా బెంజిమన్ను పట్టుకోబోయేడు. అంట్టుకోబోయేడు. అంతే... బాంబును చూసి భయపడ్డట్టు బెంజిమెన్ దూరంగా వెళ్ళిపోయేడు. అయ్యర్ కూడా బెంజిమెన్ వెంటే జారుకున్నాడు.

వెనకనుంచి ఎస్.ఐ. లాఠీతో తన వీపు మీద బాదుతున్న విషయం అప్పుడు గ్రహించేడు బాబా. గిరుక్కున వెనక్కు తిరిగి గాల్లోకి మళ్ళీ లేస్తోన్న లాఠీని లెక్క చెయ్యకుండా, అమాంతం గెంటి ఎస్. ఐ.ని వాటేసుకున్నాడు. అతడి శరీరాన్ని రెండు చేతుల్తో కసిగా తడమసాగేడు!

ఎస్.ఐ. వళ్ళు గగుర పొడిచింది. కుళ్ళిన అవాసనండు వాసన! "రాస్కెల్! తర్వాత చెప్తా నీ పని... " వెళ్ళిపోయేడు ఎస్.ఐ. చాలా హుందాగా!

"పద..." అని, తనదుప్పటి పరుచుకున్న చోటును వెళ్ళేడు బాబా. రత్తాలు కూడా అనుసరించింది.

దుప్పటి మీద వెల్లికితలా పడుకుని శూన్యం లోకి చూస్తూ తీవ్రంగా ఆలోచించసాగేడు బాబా.

రత్తాలు చిన్నగా ఏడుస్తోంది.

గంభీరంగా తయారైన దుర్భర వాతావర ణంలో ఏదో చిన్న మార్పు - " రత్తాం! ఇట్లా ఎంతకాలమని..." ఇంకా యేదో చెప్పాలనుకున్నాడు కానీ, బాబా గొంతు పూడు కుపోయింది.

'ఏం చేయ్యాలా బాబా? రోగాలతో తీసు కొని అమ్మ నాకళ్ళ ముందే ఎంత ఘోరంగా చచ్చిందో నాకు తెలుసు. అల్లాంటి బతుకు నాకొద్దనేగా బాబా - బుట్టలు అల్లుకుం టూంది...." పెద్దగా ఏడుస్తూ అమాంతం బాబా దుప్పటి మీద వాలి బాబా గుండె మీద చెయ్యేసి అతుక్కుని పడుకుంది రత్తాలు.

రత్తాలు అలా తనను అతుక్కుని పడు కుంటే ఎంత హాయిగా వుందో! మనుషులు తనను మనిషన్న విషయం మర్చిపోయి చాలా కాలమైనాక ఇప్పుడు రత్తాలు స్పర్శ బాబాను చైతన్యం చెయ్యటంలో ఆశ్చర్యం ఏముంది.?

బాబా కళ్ళ వెంట వెచ్చటి కన్నీటి బొట్లు జారేయి!

"బాబా!" చిన్నగా పిల్చింది రత్తాలు.

"ఏంటామ్మా..." బాబా గొంతులో ఎంత ఆర్ద్రత!

"మనం ఎటైనా దూరంగా పోతే?"

"అంతటా ఈ మనుషులేగా వుండేది" తాత్వికంగా నవ్వేడు బాబా.

రత్తాలు మరింతగా జరిగి, బల్లిగా బాబాను కరుచుకుపోతూ" బాబా! కుష్టు రోగం అంటు రోగమే కదూ?" అడిగింది. రత్తాలు కళ్ళలో ఏదో ఆశ!

బాబా కంగారు పడుతూ గిరుక్కున తలతిప్పి "లేదమ్మా... లేదు. ఇది అంటురోగం కానే కాదు." చెప్పేడు బాబా.

బాబా గుండె మీంచి 'ఠ'క్కున చెయ్యిలా గేసుకుంది. రత్తాలు చివాల్న లేచి దూరంగా జరిగి వెళ్ళి దోసిట్లో ముఖం దాచుకుని కుమిలి, కుమిలి ఏడుస్తోంది.

మధురానుభూతి చెదిరిపోయిందన్న బాధతో బాబా కళ్ళు తప్పిన చలనమలయ్యేయి.!

రత్తాలు ఇంకా పెద్దగా ఏడుస్తోంది.

పోలీసు స్టేషన్ మీద రాక్షసుడి కన్నులా ఎర్రబల్బు వెలుగుతోంది.!




బలభద్రపాత్రుని రమణి
సీరియల్
మొగుడే రెండో ప్రియుడు
త్వరలో...